# అల్పాహార పథకం పేదపిల్లలకు వరం

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య, రుచికరమైన భోజనం
- పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి



నాగర్‌కర్నూల్‌లో ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారాన్ని స్వీకరిస్తున విద్యార్థులు



విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరిస్తున్న కలెక్టర్లు, జెడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు, డీఈవో

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : అల్పాహార పథకం పేద పిల్లలకు వరంలాంటిదని కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఉదయ్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, మున్సిపల్ చైర్మన్ కల్పన సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా నాలుగు పాఠశాలల్లో ఈ పథకం లాంఛనంగా ప్రారంభించారు. మన ఊరు-మనబడి పథకం ద్వారా రూపుదిద్దుకున్న తరగతి గదులను సైతం ప్రారంభించారు. అనంతరం కలెక్టర్‌తోపాటు హాజరైన ప్రజాప్రతినిధులు విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఇడ్లీ, ఉప్మా, స్వీట్ కేసరి, పల్లి చట్నీ, సాంబార్, టమాట చట్నీతో అల్పాహారాన్ని స్వీకరించారు. అంతకుముందు సరస్వతీమాత చిత్రపటానికి పూజించి అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మన ఊరు-మనబడి ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని, ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులకు ఇప్పటికే మధ్యాహ్నం భోజనం అందిస్తున్నదని, బడికి వచ్చే సమయంలో ఏమీ తినకుండా వస్తున్నారని గుర్తించి ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం అరగంట ముందుగానే పాఠశాలకు హాజరుకావాలని, తల్లిదండ్రులు కూడా ఆ విధంగా మార్పులను గమనించి పాఠశాలలకు ఉదయం 8:30 పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతున్నదని, విద్యతోపాటు రుచికరమైన భోజనాన్ని కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నారని ప్రతిఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలకే విద్యార్థులను పంపాలని సూచించారు. అల్పాహార పథకం దసరా సెలవుల అనంతరం పూర్తిస్థాయిలో అందుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన విద్యాశాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు. అంతకుముందు జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి మాట్లాడుతూ అల్పాహార పథకం పేద పిల్లలకు వరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ పథకం ప్రారంభించినా దానివెనక ఓ మానవీయ కోణం ఉందన్నారు. విద్యార్థులకోసం అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నట్లు తెలిపారు. రోజుకో పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు చెప్పారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింతగా పెరుగుతుందని ఆమె తెలిపారు. అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రతి పాఠశాలలో సమర్థవంతం గా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు, మున్సిపల్ చైర్మన్ కల్పన, మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ విజయలక్ష్మి, విద్యా కమిటీ చైర్మన్ భాగ్యమ్మ, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర్లశెట్టి, డీఎస్‌వో కృష్ణారెడ్డి, సెక్టోరల్ అధికారులు వెంకటయ్య, షర్ఫోద్దీన్ ప్రసాద్‌గౌడ్, హెచ్‌ఎం సువర్ణకుమారి, ఎంపీడీవో కోటేశ్వర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



తిమ్మాజిపేటలో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న దృశ్యం

తిమ్మాజిపేట, అక్టోబర్ 6 : మండలంలోని గుమ్మకొండలో శుక్రవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. స్థానిక పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సత్యంయాదవ్ మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఊర్కొండలో..**

ఊర్కొండ, అక్టోబర్ 6 : దసరా పండుగ కానుకగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మచీరల పంపిణీ కార్యక్రమం మండలంలోని రాంరెడ్డిపల్లి, బొమ్మరాజుపల్లి, జగబోయిన్‌పల్లిలో ఎంపీటీసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 9 ఏండ్ల పాలనలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణ పనులు పరిశీలన



భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి సతీమణి జమున

తాడూరు, అక్టోబర్ 5 : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ పాఠశాల భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సతీమణి, ఎంజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మర్రి జమున పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పది రోజుల్లో భవన నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేసేలా ముమ్మరంగా పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, నాయకుడు పర్వతాలు ఉన్నారు.

## కుటుంబానికి గువ్వల అమల పరామర్శ



లింగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గువ్వల అమల

చారకొండ, అక్టోబర్ 6 : మండల కేంద్రానికి చెందిన ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి తండ్రి లింగారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. లింగారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అగ్రహారంతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ గుండె నిర్మల, సర్పంచులు ప్రశాంత్‌నాయక్, నరేశ్‌నాయక్, ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు కొండల్‌గౌడ్, సరిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి సిమెంట్ బెంచీల వితరణ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 6 :మండలంలోని పంజుగులలో హనుమాన్ ఆలయానికి వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలను శుక్రవారం వితరణ చేశారు. గ్రామంలో పర్యటించిన క్లబ్ గవర్నర్ రామకృష్ణ ఆలయానికి నాలుగు సిమెంట్ బెంచీలను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మధుమోహన్, రీజియన్ చైర్మన్, కార్యదర్శులు రమేశ్,సత్యనారాయణ తదితరులున్నారు.



ఆలయానికి బెంచీలను వితరణ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

## అతిథి అధ్యాపకుల దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్‌టౌన్, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు బోధించేందుకు రెండుపోస్టులు మంజూరయ్యాయని ప్రిన్సిపాల్ మధుసూదన్‌శర్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. తెలుగు బోధించేందుకు రెండుపోస్టులు మంజూరయ్యాయని, ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు పీజీలో కనీసం 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పీజీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి బోధన అనుభవం కలిగి ఉండాలన్నారు. పీహెచ్‌డీ లేదా ఎన్‌ఈటీ, ఎస్‌ఈటీ అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థుల జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో తేదీ 11.10.2023 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



దివ్యాంగులకు ఉపకరణాలు అందజేస్తున్న జెడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : సమగ్రశిక్ష తెలంగాణ, భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో 152 మందికి దివ్యాంగ విద్యార్థులకు రూ.కోటి విలువ చేసే 224 ఉచిత ఉపకరణాల పంపిణీ చేసినట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పన హాజరై అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ వెంకటయ్య, ఎంఈవో భాస్కర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ మురళీధర్ రెడ్డి, స్కూల్‌గేమ్స్ సెక్రటరీ ప్రసాద్‌గౌడ్, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వరశెట్టి, ఐఆర్పీలు , ఇతర అకారులు హాజరయ్యారు.

## జిగురుబుట్టలపై రైతులకు అవగాహన

తిమ్మాజిపేట, అక్టోబర్ 6 : మండలంలోని ఆవంచలో కేవీకే పాలెం రావేప్ విద్యార్థినులు శుక్రవారం నీలిరంగు జిగురు అట్టలపై అవగాహన కల్పించారు. రైతు వెంకట్‌రెడ్డి వేసిన మిరప పైరులో జిగురు అట్టల వలన ఉపయోగాలను వివరించారు. నీలిరంగు అట్టలపై జిగురుపూసి పైరులో పలు చోట్ల అమర్చడం వలన తామర పురుగును పూర్తిగా అరికట్టవచ్చన్నారు. స్వల్ప ఖర్చుతో వీటిని తయారు చేసుకోవచ్చని, దీని వలన పురుగుమందు ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా యజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో రావేప్ విద్యార్థినులు మన్విత, దీప్తి, దీపిక, దివ్య, బి.దీపిక పాల్గొన్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, R. RADHIKA, R/o 8-24, Mekalasompalli Village, Maldakal Mandal, Jogulamba Gadwal Dist., (T.S.) I have Changed my Name as S.PAVANI.

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**PLOT FOR SALE**

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**WANTED**

★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794